# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శుక్రవారం 17 నవంబర్ 2023 | NIZAMABAD | పేజీలు : 12

FRIDAY, NOVEMBER 17, 2023 | | PAGES


## బీఆర్‌ఎస్‌తోనే ప్రగతి సాధ్యం



డొంకేశ్వర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

- వెలుగుజిలుగుల తెలంగాణకు మళ్లీ చిమ్మచీకట్లు ఎందుకు ?
- బీఆర్‌ఎస్ ఆర్మూర్ అభ్యర్థి జీవన్‌రెడ్డి
- నందిపేట్, డొంకేశ్వర్‌లో ప్రచారం

- 12 లో..

- ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమే
- కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంటే దిక్కు
- ధరణి కావాల్నా.. దళారులు కావాల్నా మీరే ఆలోచించుకోవాలన్న ముఖ్యమంత్రి
- బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రైతులకు మేలు
- బీడీ కార్మికులు, టేకేదార్లకు కొత్త పింఛన్లు
- ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్
- వెల్లువలా తరలివచ్చిన జనం

లోపలి పేజీల్లో

డిచ్‌పల్లి సభలో ప్రకటించిన సీఎం కేసీఆర్

# గల్ఫ్ కార్మికులకూ బీమా ధీమా

**కొట్లాడి సాధించుకున్న** తెలంగాణలో సంపద పెంచినం. సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు పంచినం. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలు, రైతులకు మేలు జరుగుతుంది.పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశమిస్తే మళ్లీ గోసపడుడేనని సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంట్ ఉంటుందని, 24 గంటలు కరెంట్ కావాలంటే బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. ధరణిని ఎత్తేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ధరణి ఎత్తేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని హెచ్చరించారు. ధరణి కావాల్నా.. దళారులు కావాల్నా ప్రజలు ఆలోచన చెయ్యాలని కోరారు. నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో గురువారం డిచ్‌పల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ చేసిన వైఫల్యాలు, బీఆర్‌ఎస్ సాధించిన విజయాలను సవివరంగా ప్రజల ముందుంచారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగింది.. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఏం జరిగిందో చర్చ పెట్టాలి.. ఓటు వజ్రాయుధం లాంటిది. ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ ఆగమైతమని, అభివృద్ధి కావాలంటే బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

– నిజామాబాద్, నవంబర్ 16
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/డిచ్‌పల్లి











డిచ్‌పల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు వెల్లువలా తరలివచ్చిన ప్రజలు.. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాజిరెడ్డి